
# ఆలోచన

-వై.సి.పి.వెంకటరెడ్డి



తెల్లవారుతోందని హెచ్చరించింది గోడ గడియారం.

దానికి వంత పలికింది మా శ్రీమతి.

పని ఉన్నా లేకున్నా ఠంచనుగా ఐదు గంటలకు నిద్ర లేవడం అలవాటు మా శ్రీమతికి.

''ఎప్పుడో లేచానే!'' అంటూ లేచి, పొంతలో నీళ్లు పుడిసిలితో తీసుకొని, నోట్లో పోసుకుని, పుక్కిలించి ఉమ్మేసి చెప్పులేసుకొని చెంబు పట్టుకుని బహిర్భూమికి బయల్దేరాను.

అల్లంత దూరంలో వస్తున్న ఆడమనిషి మసక చీకట్లో తలగా కనిపించింది.

ఆమె చేతిలోనూ చెంబు ఉంది. బహిర్భూమికి వెళ్లి వస్తున్న ఆడమనిషిని పలకరించకూడదని పక్కకు తప్పుకొని ముందుకు సాగబోయాను.

''ఇంత పద్దన్నే ఎక్కడ సామీ?'' అంది మంగమ్మ.

నేను అడగ కూడదనుకున్న ప్రశ్న ఆమె అడిగేసింది. అంటే ఆమె బహిర్భూమికి వెళ్లలేదన్నమాట.

వెళ్లలేదని అనుకోడానికి ఆస్కారం కూడా ఉంది. ఆమె వెంట ఏడెనిమిదేళ్ల కుర్రాడున్నాడు. బహిర్భూమికయితే వాణ్ణి వెంటబెట్టుకొని వెళ్లదు.

''నువ్వెక్కడినుంచి మంగమ్మా?'' అన్నాను.

## అవన్నీ అబద్ధాలే

**త**ళతళ మెరిసే పలువరుసతో కనువిందైన సోయగాలతో నిన్నమొన్నటి దాకా జనాన్ని తన చుట్టూ తిప్పుకున్న మాధురి దీక్షిత్‌పై అదేపనిగా రూమర్లు పుట్టుకొస్తున్నాయి. తన సెక్రటరీ రిక్కూని సంవత్సరం క్రితమే పెళ్లి చేసుకుందనీ, విడదీయని ప్రేమ వాళ్ల మధ్య నడుస్తోందనీ వదంతులు వినబడుతుంటే మాధురి అవన్నీ అబద్ధాలే అని కొట్టి పారేస్తోంది. నేనూ ఇలాం టివి విన్నాను. అతను నా సెక్రటరీ. కలిసి బైటికి వెళతాం. అంతసేపటికే అతణ్ణే పెళ్లి చేసుకు న్నానంటే సరిపోతుందా? అంటోంది (నిప్పులేందే పొగరాదన్న సంగతి తెలీదు కాబోలు)



''పిలగానికి జరం సామీ!''

''అప్పుడే కదిరి బస్సొచ్చిందా?'' అన్నాను చికిత్స కోసం రాత్రి కదిరికెళ్లి ఇపుడు వస్తోందేమో అన్న అభిప్రాయంతో.

''బస్సేంది సామీ. ఎవురి మొగము సూడకుండా పోయి మూడు దావలు కలిసే చోట ముద్ద బెట్టి దాటిస్తే జరం పోతుందని దాటిచ్చుకుని వత్తా ఉండా!'' అంది మంగమ్మ.

''ముద్దబెట్టి దాటిస్తే మందూ మాకూ లేకుండా జ్వరం నయమవుతుందా మంగమ్మా?''

''ఎందుగ్గాదు సామీ. మా పుల్లమ్మ కూతురు ఎల్లమ్మకు బాగ్గాలా?''

''అలాగా!'' అంటూ ముందుకు సాగాను.

కాళ్లు నడుస్తున్నాయి. కానీ మనసు మాత్రం మంగమ్మ మాటల చుట్టూ పరిభ్రమిస్తోంది.

కంప్యూటర్ల సహాయంతో రోగ నిర్ధారణ జరుగు తున్న ఆధునిక కాలంలోకూడా మూఢనమ్మకాల పరిధినుంచి బయటపడలేని మంగమ్మ లాంటి వాళ్లు సమాజంలో ఉన్నారంటే బాధ్యులెవరు?

ఆలోచించుకొంటూ వెళ్తోంటే మంగమ్మ చెప్పిన మూడు దారులు రానే వచ్చాయి. ఆమె చెప్పిన ముద్ద లాంటి వస్తువేదో కనిపించింది. ఆగి కాస్త పరిశీలనగా చూశాను. చిన్న శివలింగం ఆకారంలో చేసిన అన్నం పిడచలా ఉంది. పేడతో అలికి ఏదో ఓ ఆకు పరిచి ఆ ఆకుమీద ముద్ద ఉంచింది. ఊగుబత్తీలు వెలి గించి ఆ ముద్దలో ఉంచింది. కుంకుమ బొట్లు కూడా పెట్టింది. తమల పాకులో వక్కలు ఓ రూపాయి నాణెము పెట్టింది.

ముద్దపెట్టి దాటించడమంటే యిదేనా అను కున్నాను. కొంతమంది పొలిమేర రాళ్లను, నంబ ర్రాళ్లను పూజించి తమ పిల్లలకు జ్వరం రాకుండా చేయమని మొక్కుకుంటూ ఉంటారు.

దీర్ఘవంక ముగించుకుని యింటికొచ్చే సరికి మా పక్కింటి ముంగిట్లో జనం మూగారు.

ఎవరి కోసమో ఆత్రంగా చూస్తున్నారు.

''వేపాకు... వేపాకు!'' అంటూ హడావుడి చేసు _న్నారు.

విషయం అర్థంకాక ''ఏమయింది? ఏమ యింది?'' అంటూ అడిగాను నేనూ ఆత్రంగా.

''పాము'' అన్నారు గుంపులోంచి ఎవరో.

''పామా? ఎక్కడుంది?' అన్నాను - పాముని చంపడానికి జనం పోగయ్యారన్న ఉద్దేశంతో.

''చేలో ఉండిందట.''

''అయితే ఇక్కడేం చేస్తున్నారు?''

''రమణకు పురుగు ముట్టింది సార్...'' అన్నారు యిద్దరు ముగ్గురు.

రమణ మా పక్కింటి రామయ్య కుమారుడు. డిగ్రీ చదివాడు. ఇంకా చదివించి ఉద్యోగం చేయించే ఇష్టం లేక ఇంటివద్దనే ఉంచుకున్నాడు రామయ్య.

''కాస్త పక్కకు తప్పుకోండి గాలి తగలనీ!'' అన్నాను రమణ చుట్టూ మూగిన జనాన్ని ఉద్దేశించి.

నామాట ఎవరూ ఖాతరు చేయలేదు. ఎవరికి తోచిన సలహా వారు ఇస్తున్నారు.

''కదిరికి తీసికెళ్దాం చిన్నాన్నా!'' అన్నాను రామయ్యతో.

''పోదాం అన్నయ్యా!'' అన్నాడు రమణ.

మాట స్పష్టంగా రాలేదు. తడబడుతున్నట్లు అని పించింది.

''కదిరికెందుకు లేండి సారూ, డాకటర్లకేం తెలు త్తుంది!'' అంది ఓ నడివయస్కురాలు తిత్తిలోంచి కట్లుపొడి తీసి నోట్లో పోసుకుంటూ.

''డాక్టర్లకు తెలియకపోతే నీకు తెలుస్తుందా?'' అన్నాను కోపంగా- వాళ్ల అమాయకత్వానికి నవ్వాలో ఏడవాలో పాలుపోక.

''మంతరాల మల్లన్న మంతరిత్తాడు'' అంది మంగమ్మ.

''మంత్రాలకు చింతకాయలు రాల్తాయా మంగ మ్మా!''

''మల్లన్న ఎంతో మందికి మంతరిచ్చిండాడు. అందరికీ బాగయింది'' అంది పుల్లమ్మ.

''విషం లేని పాము కాటేస్తే మంత్రించినా మంత్రించక పోయినా ప్రమాదం లేదు. నాగుపాము కరిస్తే యాంటీ వీనమ్ ఇంజెక్షన్ వేయకపోతే మనిషి బతకడు.''

''మీకేం తెలుసు సారూ! అన్నిటికీ సూదేయ ల్లంటారు? మల్లన్న మంతిరిత్తే ఆ పామొచ్చి యిసం పీకేత్తాది'' అంది మంగమ్మ.

'' ఏ పాము?''

''కరిసిన పామే!''

''అయ్యో నీకేం వెర్రి మంగమ్మా? కాటేసిన పామొచ్చి విషం పీల్చేస్తుందా? ఇవన్నీ మాయదారి మంత్రగాళ్ల మాటలు. పామొచ్చి విషం పీల్చేస్తుందని ఎదురు చూస్తూ కూచుంటే మనిషే వెళ్లి పోతాడు. పదండి కదిరికి పోదాం'' అన్నాను.

''మల్లన్న కత నీకు తెల్దుసారూ... బలే మంత్రగాడు. మొన్న యంగటమ్మ యింట్లో దొంతల సందన నాగుబాము పెట్టి పెట్టుకొని పండుకొంటే మల్లన్న పరక పుల్లకు మంతరిచ్చి ఆ పుల్లను సీల్చి పారేత్తే పుల్ల సీలిపోనట్ల సీలిపోయింది పాము'' అంది పుల్లమ్మ.

''నువ్వు చూశావా?''

''సూసె నోల్లంతా సెపతా వుండారు.''

ఇంతలో వేపాకు తెచ్చాడో కుర్రాడు.

వేపాకు లాక్కొని మంత్రించసాగాడు మల్లన.

''అయ్యా. విషం రక్తంలో కలిసి తలకెక్కుతుంటే నువ్వు వేపాకు తీసుకుని మంత్రిస్తే ఏం ప్రయోజనం? నీ స్వార్థంతో మనిషిని చంపేస్తావ్!'' అన్నాను ఆవే శంగా.

''నా మంతర మెట్లాంటిదో నీ కేం తెలుత్తాది సారూ? నా తలకాయిలో ఎన్ని ఎంటికలుండాయో అంత మందికి మంతరిచ్చి బాగసేసిందా... రమణకు బాగసెయ్యలేక పోతే నీ ఉచ్చపోసి నా మీసం కొరి గిచ్చు...'' అన్నాడు మల్లన్న తన గుబురు మీసాల మీద చెయ్యేసి దువ్వుతూ.

''మంతరిచ్చు మల్లన్నా! సారుకేం తెలుసు గాని...!'' అన్నారు ఒకేసారి కొంతమంది.

అపహాస్యంగా నావేపోసారి చూసి బిగ్గరగా మం త్రించసాగాడు మల్లన్న.

అక్కడ చేరిన వాళ్లంతా మల్లన్నకు మద్దతు పలుకుతున్నారు గానీ నా మాటల్లోని మంచి చెడుల గురించి పట్టించుకొన్న నాథుడు లేడు.

ఏం చెయ్యాలో నాకు పాలుపోలేదు.

రామయ్య భార్య రాజమ్మ కాలుగాలిన పిల్లిలా బయటికి యింట్లోకి తిరుగుతోంది.

## నా అందం ఏమైపోవాలి!

***యాం**గ్రీహీరో అజయ్‌దేవగన్‌ని ప్రేమించి పెళ్లి చేసుకున్న కాజోల్ హాయిగా కాపురం చేసుకుంటోందని అందరూ అనుకుంటుంటే గ్లామర్ కాపాడుకునేందుకు నానా పాట్లు పడుతోంది. పెళ్లయ్యేసరికి కాస్త వళ్లు చేసి బరువు పెరిగిందట. దీంతో 'హమ్మో! ఇలాగైతే ఇంకేవన్నా ఉందా! నా అందం అంతా ఏమై పోవాలని' రోజూ ఎక్సర్‌సైజులు, డైటింగ్ చేసూ స్లిమ్ తయారవ్వాలని చూస్తోందట. శిల్పా శిరోద్కర్‌లా నాజూగ్గా ఉండాలని కోరికంది. (అజయ్‌ని అడిగితే ఏదైనా సలహా ఇచ్చేవాడేమో కదా!)*



కాల్లు మొగం కడుక్కుని నాగలయ్యకు ముడుపు కట్టండత్తమ్మా! అంది ఓ ముత్తయిదువ ఆరిందలా.

ఆమె హడావుడిగా బాతురూమ్‌లోకెళ్లి కాళ్లూ ముఖం కడుక్కొని పైట కొంగుతో ముఖం తుడుచుకుంటూ యింట్లోకెళ్లింది.

బాధతో మెలికలు తిరిగి పోతున్నాడు రమణ.

''బయపడాకు. ధైర్యంగా ఉండు...'' అంటున్నాడు మల్లన్న.

మూణ్ణెల్ల క్రితం కాపురానికొచ్చిన రమణ భార్య ఓ మూల కూచొని వెక్కుతోంది.

''యెర్రిదానా! యేడుత్తూ కూకుంటే వచ్చిన గండం పోతుందా? మీ యిల్లెలపు దేవునికి మొక్కుని ముడుపు గట్టు!'' అంది ఓ నడి వయస్కురాలు చూపుడు వేలుతో చున్నం తీసి నాలుకకు రాసుకుంటూ.

'' ఒక్క పేడుంటే కాసిం తిత్తావాక్కా!'' అంది ఆ నడి వయస్కురాలు పక్కన కూచున్న మరో మధ్య వయస్కురాలు.

తిత్తిలోంచి ఓ ముక్క తీసి ఆమె చేతిలో పెట్టింది.

'' ఆ సేత్తోనే కాసింత ఆకు, కుంచెం సున్నం ఈమ్మా!'' అంది.

ఎవరి లోకాభిరామాయణంలో వారున్నారు.

''కాంతమ్మత్తను పిలసకత్తే బావుండు'' అంది మంగమ్మ.

''యా కాంతమ్మత్తను?'' అడిగింది పుల్లమ్మ.

''రెడ్డోరి కాంతమ్మత్తను.''

''ఎందుకు?''

''ఏంది పుల్లమ్మా! అంట్లంటావ్? ఆమె చేతిలో గరుడ రేకుండ్లా? పాము కాటేసిన సోట ఆమె సేత్తో తాకితే తలకెక్కిన యిసమంతా ఆమె సేతిలో కొచ్చేత్తాది.''

''అయితే రాజమ్మా! పిన్నమ్మతో సెప్పు మల్లా!''

వాళ్ల సంభాషణ వింటున్న నాకు మతిపోయినట్లయింది.

రమణ శరీరమంతా చెమటతో నిండిపోతోంది. నోటిలో నురగ రాసాగింది.

అతడి పరిస్థితి చూసి నా గుండె దడదడ లాడసాగింది, కాళ్లు కంపిస్తున్నాయి.

''పాపం. రమణను చంపేస్తాడు మల్లన్న'' అన్నాను.

''మంత్రాల మీద మీకు నమ్మకం లేదా సార్?'' అడిగాడు అప్పుడే వచ్చిన రామలింగం.

''మంత్రాలు - తంత్రాల గురించి మీకు తెలియందేముంది రామలింగం? అవన్నీ కేవలం బూటకం! మాయ మాటలు చెప్పి అమాయకుల్ని వలలో వేసుకుని పబ్బం గడుపుకొనే తెలివైన స్వార్థపరులు చెప్పే మాటలివి.''

''మల్లన్న మంత్రించిన వాళ్లెంతోమంది బతికారే మరి!''

''సర్పాలెన్నో రకాలున్నాయి గదా! మల్లన్న మంత్రించి బతికించిన వాళ్లను కాటేసిన పాములు విషం లేనివి కావచ్చు.''

''ఇటీవల ఎవరికో నాగుపాము కాటేస్తే అతడికి మంత్రించి నయం చేశాడట మల్లన్న.''

నాగు పామయినా కాటేసేముందు, కప్పనో, ఎలుకనో మింగి ఉండవచ్చు. లేక ఏ జంతువునో కాటేసి ఉండవచ్చు. అలాంటపుడు దాని విషంలో కొంత భాగం అది కాటేసిన వాటికి పోతుంది. ఆ తరువాత అది కాటేసిన జంతువుకుగాని, మనిషికి గాని అంత ప్రమాదం ఉండదు.''

''అయితే రమణను కదిరికి తీసి కెళ్లడం మంచిదంటారా?''

''మంచిది కదా!'' అని, ''బండి కట్టించు చిన్నాన్నా!'' అంటూ రామయ్యకు చెప్పి దుస్తులు మార్చుకోడానికి యింట్లోకి వెళ్లాను.

మార్చుకుని బయటి కొచ్చేసరికి బండికి కట్టిన ఎద్దుల్ని వదిలేయమంటోంది మంగమ్మ.

''ఎందుకు? ఎద్దుల్ని వదిలేయమంటున్నావ్ మంగమ్మా? రమణ బతక గూడదనుకున్నావా?'' అన్నాను.

'' ఏంది సార్ అట్లంటారు? అందుకే గదా సదువుకున్నోల్ల కంటే సాకలి మేలంటారు పెద్దోల్లు'' అంది మంగమ్మ.

''ఏం ఎందుకని? నేనేం తప్పు చేస్తున్నానని?'' అడిగాను.

''తప్పుగాదా? ఆదివారం అమాసి... పరమటికి పాతారా?'' ఎదురు ప్రశ్న వేసింది మంగమ్మ.

''శత్రువు వెంబడిస్తుంటే చుక్కెదురని చావడానికి సిద్ధపడతారా ఎవరైనా? శకునాలు, వార శూలాలు చూడ్డానికిదేమన్నా పెళ్లా?'' అన్నాను.

''ఏమయినా ఈ పొద్దు మాత్రం యిల్లిడిసి పోడానికి ఈల్లేదు'' అంది మంగమ్మ మొండిగా.

''ఏం చిన్నాన్నా! మీరేమంటారు?'' అన్నాను రామయ్యతో.

''ఏందో ఈల్లంతా అమావసంటా ఉంటారే!'' అంటూ నీళ్లు నమిలాడు రామయ్య.

''మీ ఇష్టం!'' అంటూ యింట్లోకి వెళ్లాను. రామలింగం నాతోబాటు యింట్లోకొచ్చి కూచున్నాడు.

కాసేపట్లో హృదయ విదారకమైన ఏడుపులు, అరుపులు సముదాయింపులతో ముంగిలి మార్మోగిపోయింది.

''పాపం, రమణ పోయినట్లుంది!'' అంటూ ఆదరాబాదరా బయటికెళ్లింది మా ఆవిడ.

''పాపం. దురదృష్టవంతురాలు కమలమ్మ!'' అంది ఓ గొంతు రమణ భార్య నుద్దేశించి.

''ఛీ. పాపిష్టిది!'' అంది మంగమ్మ.

మంగమ్మను పడేసి కొట్టాలన్నంత కోపమొచ్చింది.

''నువ్వే వాణ్ణి చంపేసింది '' అన్నాను కోపం పట్టలేక పళ్లు పటపట కొరుకుతూ.

''మనసేతిలో ఏముంది సారూ? అంతా ఆ పైవాని దయ. అది పాముగాదు. ఆ పిల్లోని పాలిటి మిత్తి'' అంది మంగమ్మ.

''మనమెన్ని చెప్పినా ఇలాంటి వాళ్లు సమాజంలో ఉన్నన్నాళ్లూ ఈ మూఢ నమ్మకాలు పోవుసార్!'' అన్నాడు రామలింగం.

''మూఢనమ్మకాలకు మూలమేందంటావు?''

''నిరక్ష రాశ్యత అనుకుంటా!''

''కాదు, బాగా చదువుకొన్న వాళ్లు కూడా ఎంతో మంది మూఢనమ్మకాల్ని నమ్ముతున్నారు. మూఢ నమ్మకాలు సమూలంగా సమసి పోవాలంటే హేతుబద్ధమైన ఆలోచన కావాలి. మారుమూల పల్లెల్లో కూడా చోటుచేసు కొన్న రేడియోలు, టీవీలు, వార్తా పత్రికల ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టి ప్రజల్ని చైతన్యులను చేయాలి'' అన్నాను.

''మంచి ఆలోచన '' అన్నాడు రామలింగం.